
సాక్షి పశ్చిమగోదావరి

బుధవారం | 5 | ఏప్రిల్ | 2023



ఆటలకు వేళాయె..

ఈ నెలాఖరు నుంచి వేసవి సెలవుల నేపథ్యంలో విద్యార్థులకు ఒత్తిడి నుంచి విరామం కోసం వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నారు. 8లో ▸



అభాగ్యులపై 'వాత్సల్యం'

ఎలాంటి ఆదరణ లేక అభాగ్యులుగా మిగిలిన పిల్లలకు విద్య, వైద్య అవసరాల కోసం మిషన్ వాత్సల్య పథకంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సేవలు అందిస్తున్నాయి. 8లో ▸

మట్టి అక్రమ తవ్వకాలపై ఫిర్యాదు

ద్వారకా తిరుమల మండలం గుణ్ణంపల్లి వద్ద పోలవరం కుడి కాలువ గట్టును కొల్లగొడుతున్న వారిపై చర్యలకు సోమవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. మట్టి అక్రమ తవ్వకాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. 8లో



	ఇఫ్తార్ బుధవారం సాయంత్రం	సహరి గురువారం వేకువజాము
భీమవరం	6.25	4.35
తాడేపల్లిగూడెం	6.26	4.43
నరసాపురం	6.23	4.34

రంజాన్ వేళలు

న్యూస్‌రీల్

కలెక్టరేట్‌లో సంబరాలు



కేక్ కట్ చేస్తున్న కలెక్టర్ ప్రశాంతి తదితరులు

భీమవరం(ప్రకాశం చౌక్): పశ్చిమగోదావరి జిల్లా నూతనంగా ఏర్పడి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం కలెక్టర్ పి.ప్రశాంతితో కలిసి సిబ్బంది కేకు కట్ చేసి ఆనందం పంచుకున్నారు. జిల్లా రెవెన్యూ అధికారి కె.కృష్ణవేణి, కార్యాలయం ఏవో దుర్గా కిషోర్, డీఎల్‌డీఓ అప్పారావు కలెక్టర్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ రానున్న రోజుల్లో జిల్లా అభివృద్ధికి పట్టుదలతో పనిచేసి కొత్త జిల్లాలో మొదటి ఉద్యోగిగా గుర్తుండిపోవాలని అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి కలెక్టర్ సిబ్బందికి తినిపించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం, నిజాముద్దీన్ షా, వి.పెద్దిరాజు, పి.జగన్‌మోహన్, పి.గౌతమి, పీవీ సాంబశివరావు, కే.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

83 శాతం మేర పెన్షన్ల పంపిణీ



భీమవరం 21వ వార్డులో వృద్ధురాలికి పెన్షన్ అందచేస్తున్న దృశ్యం

భీమవరం(ప్రకాశం చౌక్): జిల్లాలో పెన్షన్ల పంపిణీ తెల్లవారుజామునుంచి సాయంత్రం వరకూ నిర్విరామంగా జరిగింది. వలంటీర్లు, సచివాలయ సిబ్బంది లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పెన్షన్ అందిస్తున్నారు. జిల్లాలో 2,18,294 పెన్షన్ లబ్ధిదారులు ఉండగా వారికి రూ.59.50 కోట్లు చెల్లించాల్సి ఉంది. మంగళవారం 1,80,142 మందికి పెన్షన్లు అందచేశారు. 83 శాతం పెన్షన్లు పంపిణీ చేశారు.

పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన జేసీ



గ్రూపు-4 పరీక్షలను పర్యవేక్షిస్తున్న జేసీ జేవీ మురళీ

తాడేపల్లిగూడెం: ఏపీపీఎస్సీ గ్రూపు 4 పరీక్షల్లో మాస్ కాపీయింగ్ జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ జేవీ మురళీ ఆదేశించారు. పట్టణంలోని శశి ఇంజనీరింగ్ కళాశాలలో గ్రూపు 4 పరీక్షలను మంగళవారం ఆయన పరిశీలించారు. పరీక్ష నిర్వహణలో లోపాలు జరుగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. పరీక్షల నిర్వహణను సీసీ టీవీలలో జేసీ స్వయంగా పర్యవేక్షించారు.

చెస్ పోటీలకు ఎంపిక



చెస్ క్రీడాకారిణి భవిష్యను అభినందిస్తున్న దృశ్యం

సాక్షి, భీమవరం: రాష్ట్ర స్థాయి అండర్-17 బాలికల చెస్ పోటీలకు భీమవరం అనసూయ చెస్ అకాడమీకి చెందిన దాట్ల భవిష్య ఎంపికైందని చెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మాదాసు కిషోర్ మంగళవారం చెప్పారు. ఇటీవల భీమవరంలో నిర్వహించిన జిల్లా స్థాయి చెస్ పోటీల్లో భవిష్య విజయం సాధించి పోటీలకు ఎంపికైందన్నారు. ఈ నెల 21న విజయవాడలో నిర్వహించే పోటీల్లో భవిష్య పాల్గొంటుందని తెలిపారు.

ఆరోగ్యశ్రీలో క్యాన్సర్‌కు చికిత్స

- భీమవరంలో అందుబాటులోకి క్యాన్సర్ వైద్యం
- గతేడాది జూన్ నుంచి ఆరోగ్య శ్రీలో వైద్య సేవలు
- ఇంతవరకు 2,579 మందికి చికిత్స
- రూ.7.53 కోట్లను ఖర్చు చేసిన ప్రభుత్వం



భీమవరంలోని ఒమెగా ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీలో వైద్య సేవలు పొందుతున్న బాధితులు

భీమవరం(ప్రకాశం చౌక్): ఆరోగ్య శ్రీలో క్యాన్సర్‌కు వైద్య సేవలు అందిస్తూ ప్రభుత్వం క్యాన్సర్ బాధితులకు అండగా నిలుస్తోంది. ఇటీవల భీమవరంలో కూడా ఆరోగ్య శ్రీలో క్యాన్సర్ బాధితులకు చికిత్స అందుబాటులోకి వచ్చింది. గతంలో ఆరోగ్యశ్రీలో చికిత్స కోసం దూరప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేది. దీంతో చాలా ఇబ్బందులు పడేవారు. భీమవరంలో ఏర్పాటు చేసిన ఒమేగా క్యాన్సర్ ఆస్పత్రిలో వైద్యం అందుబాటులోకి రావడంతో రోగులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గతంలో చికిత్స కోసం జిల్లా నుంచి దూర ప్రాంతాలైన ఏలూరు, విజయవాడ, కాకినాడ, విశాఖపట్నం, గుంటూరు తదితర ప్రాంతాలకు వెళ్లి వైద్య సేవలు పొందేవారు. పేషేంట్లు అంత దూరం ప్రయాణించడానికి, అక్కడ ఉండటానికి ఇబ్బందులు పడేవారు. ఇప్పుడు భీమవరంలో అందుబాటులోకి రావడంతో జిల్లాతో పాటు తూర్పుగోదావరి జిల్లాలోని క్యాన్సర్ పేషేంట్లు కూడా వైద్య సేవలు పొందుతున్నారు.

రూ. 5 లక్షల వరకూ ఉచితంగా సేవలు

ఆరోగ్యశ్రీలో క్యాన్సర్‌కు సంబంధించిన పరీక్షలు, రేడియేషన్, కీమోథెరపీ, ఆపరేషన్లు ఉచితంగా చేస్తున్నారు. వీటికి రూ.40 వేల నుంచి రూ. 5 లక్షల వరకు వ్యాధి దశను బట్టి ఖర్చవుతుంది. ఈ ఖర్చును ప్రభుత్వం భరించి వైద్యం అందించి వారిని బతికిస్తుంది. గతంలో క్యాన్సర్‌కు ఉచితంగా వైద్యం లభించక అప్పులు చేసి వైద్య సేవలు పొందేవారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల చికిత్స చేయించుకోలేక రోగులు చనిపోయేవారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వచ్చిన తర్వాత క్యాన్సర్‌కు ఆరోగ్యశ్రీలో వైద్యసేవలు ఏర్పాటు చేసి అనేక మంది బాధితులను రక్షిస్తున్నారు.

ఇంతవరకు 2,579 మందికి వైద్య సేవలు

భీమవరం ఇంతవరకు 2579 మంది క్యాన్సర్ పేషెంట్లుకు వైద్య సేవలు అందించారు. 240 మందికి ఆపరేషన్లు చేయగా అందుకు రూ.1.11 కోట్లు, 394 మందికి రేడియేషన్ చేయగా.. అందుకు రూ 3.63 కోట్లు ప్రభుత్వం ఖర్చుచేసింది. కీమోథెరపీ 1945 మందికి చేయగా అందుకు రూ 2.79 కోట్లను ఖర్చు చేశారు.

పేద, మధ్యతరగతికి భరోసా



భీమవరంలోని క్యాన్సర్ ఆసు పత్రిలో ఆరోగ్యశ్రీలో మా అమ్మకు ఉచితంగా ఆపరేషన్ చేశారు. దగ్గర్లోనే క్యాన్సర్ ఆసుపత్రి ఉండడం.. అందులో ప్రభుత్వం ఆరోగ్యశ్రీ సదుపాయం కల్పించడం వల్ల దూర ప్రాంతాలకు వెళ్లి వైద్య సేవలు పొందే భారం తగ్గింది. పేద, మధ్య తరగతి చెందిన పేషెంట్లకు ఆరోగ్యశ్రీ భరోసాగా ఉంది.

– పి.వెంకట పద్మావతి, పసలదీవి

ఉచితంగా రేడియేషన్ చికిత్స



భీమవరం క్యాన్సర్ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ ద్వారా నా భర్తకు క్యాన్సర్ సంబంధించి రేడియేషన్ చికిత్స చేస్తున్నారు. కూలి పనులు చేసుకునే మాకు వైద్యం కోసం ఖర్చు చేసే స్తోమత లేదు. ప్రభుత్వం ఆరోగ్యశ్రీలో క్యాన్సర్‌కు రేడియేషన్ చికిత్స సౌకర్యం కల్పించడంతో నా భర్తకు ఉచితంగా వైద్యం అందిస్తున్నారు.

– సీహెచ్.మరియమ్మ, అనకాపల్లి

పౌష్టికాహారంతోనే ఆరోగ్యవంతమైన సమాజం



చిన్నారులను ముద్దాడుతున్న కలెక్టర్ ప్రశాంతి

సాక్షి, భీమవరం: పౌష్టికాహారంతోనే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి అవకాశమేర్పడుతుందని కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. భీమవరం బీవీ రాజు కళాశాల ఆడిటోరియంలో మంగళవారం మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పోషణ్ పఖ్వాడ ముగింపు కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ ఏడాది చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించడంతో మార్చి 20 నుంచి పౌష్టికాహార పక్షోత్సవ కార్యక్రమాలను ప్రారంభించగా అంగన్‌వాడీ, ఆరోగ్య శాఖ సమన్వయంతో చిరుధాన్యాలు, పౌష్టికాహారం వినియోగంతో ఆరోగ్యం పరంగా కలిగే లాభాలను వివిధ కార్యక్రమాల ద్వారా ప్రచారం చేస్తున్నట్లు చెప్పారు. సరైన పౌష్టిక ఆహారం తీసుకుంటే ఆరోగ్య సమస్యలను అధిగమించవచ్చన్నారు. కౌమార దశలో ఉన్న బాలికలు, గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పిల్లలకు చిన్ననాటి నుంచే క్యారెట్లు, పండ్లు, కాయగూరలు తినే అలవాటును విధిగా నేర్పించాలన్నారు.

ఫిష్ ఆంధ్ర అవుట్‌లెట్లపై సమీక్ష



మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంతి

భీమవరం(ప్రకాశం చౌక్): ఫిష్ ఆంధ్ర అవుట్‌లెట్స్ త్వరితగతిన గ్రౌండ్ చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. భీమవరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టర్ ఫిష్ అంధ్ర అవుట్‌లెట్ల ఏర్పాటుపై మంగళవారం సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్టాల్స్ పెట్టుకున్న వారు అందులో ఫుడ్ ప్రాసెసింగ్ చేసినట్లయితే వారికి 35 శాతం రాయితీ కల్పిస్తామని తెలిపారు. ఇప్పటికే గుర్తించిన లబ్ధిదారులకు రుణాలను త్వరితగతిన మంజూరు చేయాలన్నారు. ఫిష్ అవుట్‌లెట్ల ఏర్పాటుకు అనువైన స్థలాలను క్షేత్రస్థాయిలో గుర్తించే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఇప్పటికే గుర్తించిన లక్ష విలువగల 245 ఫిష్ ఔట్‌లెట్స్‌లో 120 గ్రౌండింగ్‌కు సిద్ధంగా ఉన్నాయన్నారు. రూ.10 లక్షల విలువైన యూనిట్లు 13 గుర్తించారని, రూ.20 లక్షల యూనిట్లు నాలుగు గుర్తించారని వీటి త్వరితగతి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టరు పి.ప్రశాంతి ఆదేశించారు. ఫిష్ కియోస్కీలు, టు వీలర్ యూనిట్లు, త్రీ వీలర్ యూనిట్లు, ఆక్వా ల్యాబ్ పెట్టుకునే వారిని గుర్తించి వారిని ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లాలో హోటల్ మేనేజ్‌మెంట్ చేసిన స్టూడెంట్స్‌ను గుర్తించి వారికి ఫిష్ కియోస్కీలు ఏర్పాటుకు ప్రోత్సహించాలని కలెక్టరు సూచించారు. సమావేశంలో ఇన్‌చార్జ్ జిల్లా మత్స్య శాఖ అధికారి డా కె.మురళీ కృష్ణ , హార్టికల్చర్ ఏడీఏ దుర్గేష్, మత్స్య శాఖ ఏడీలు రాజ్ కుమార్, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

ఆరుగురు ఎస్సైల బదిలీ

సాక్షి, భీమవరం: జిల్లాలోని ఆరుగురు పోలీసు ఎస్సైలను బదిలీ చేస్తూ ఎస్పీ ఉత్తర్వులు జారీ చేశారు. పోడూరు ఎస్సైగా పని చేస్తున్న వై.నాగలక్ష్మిని భీమవరం ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌కు అటాచ్ చేశారు. వీఆర్‌లో ఉన్న ఎస్.శ్రీనివాస్‌ను పాలకొల్లు రూరల్‌కు, పాలకొల్లు రూరల్ ఎస్సై కె.శ్రీనివాస్‌ను తణుకు పట్టణానికి, నరసాపురం టౌన్ ఎస్సై సీహెచ్ జయలక్ష్మిని భీమవరం దిశా పోలీసు స్టేషన్‌కు, భీమవరం దిశ పోలీసు స్టేషన్ ఎస్సై డి.రామ్‌కుమార్‌ను పోడూరు పోలీసు స్టేషన్‌కు, వీఆర్‌లో వి.అప్పలరాజును నరసాపురం టౌన్ పోలీసు స్టేషన్‌కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీచేశారు.

సంక్షేమ పథకాలతో ఆదుకుంటే తప్పేంటి?

- మండలి ఛైర్మన్ మోషేన్ రాజు
- తాడేరు వంతెన నిర్మాణానికి శంకుస్థాపన



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న శాసన మండలి ఛైర్మన్ మోషేన్ రాజు, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం(ప్రకాశం చౌక్): 20 గ్రామాల మీదుగా వెళ్లే ప్రధాన రహదారిలో సుమారు రూ.2.30 కోట్లతో తాడేరు వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేయడం శుభ పరిణామమని శాసన మండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజు, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం-నరసాపురం రహదారి గునుపూడి సౌత్ డ్రైన్‌పై తాడేరు వంతెన నిర్మాణానికి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మోషేన్ రాజు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న వంతెనకు మోక్షం దొరికిందని అన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రజల ప్రభుత్వమని, ప్రతిపక్షం విమర్శలు చేయడం సహజమని, అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓర్వలేక విమర్శలు చేయడం తగదని అన్నారు. అర్హులైన ప్రతిఒక్కరికీ ప్రభుత్వ పథకాలను అందిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం ఉచిత పథకాలు ఇస్తుందని ప్రతిక్షాలు గగ్గోలు పెడుతున్నాయని, కాని ప్రజలు ప్రభుత్వానికి పన్నుల రూపంలో డబ్బులు చెల్లిస్తున్నారని, ప్రభుత్వం తిరిగి ఆ డబ్బును పేద ప్రజల అభివృద్ధికి ఖర్చు చేస్తుంటే ప్రతిపక్షాలు ఎందుకు గగ్గోలు పెడుతున్నాయో అర్థం కావడం లేదని వ్యాఖ్యానించారు.

ఆరునెలల్లో పూర్తి చేస్తాం: గ్రంధి శ్రీనివాస్

ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ తాడేరు వంతెనకు 9 సార్లు టెండర్లు పిలిచినా ఎవరూ ముందుకు రాలేదని, రూ 1.90 కోట్లతో మొదట టెండర్ పిలిచామని, ఇప్పడు రూ 2.30 కోట్లతో వంతెనకు శంకుస్థాపన చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేయడంతో ప్రతిపక్షాలకు నిద్ర పట్టడం లేదని అన్నారు. త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని, 6 నెలల్లోనే పూర్తి చేస్తామని అన్నారు. డీసీఎంఎస్ ఛైర్మన్ వేండ్ర వెంకటస్వామి, ఏఎంసి ఛైర్మన్ కోటిపల్లి బాబు, ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహారాజు, జెడ్పీటీసీ కాండ్రేగుల నరసింహరావు, ఏఎంసీ మాజీ ఛైర్మన్ తిరుమాని ఏడుకొండలు, కమిషనర్ ఎం.శివరామకృష్ణ, తహసీల్దార్ వై.రవికుమార్, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కామన నాగేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ కన్వీనర్ తోట భోగయ్య, కోడె యుగంధర్, మానేపల్లి నాగన్న బాబు, నల్లం రాంబాబు, చెల్లబోయిన సూర్యప్రకాష్, గాదిరాజు సుబ్రహ్మణ్యం రాజు, నామన మహేష్, కోమటి రాంబాబు, గూడూరి ఉమాబాల, పోలిశెట్టి దాసు, గూడూరి ఓం కార్ తదితరులు పాల్గొన్నారు.

పాడి పశువులకు బీమా చేయించాలి

ఏలూరు (టూటౌన్): జిల్లాలోని రైతులు తమ పాడి ఆవులు, గేదెలకు బీమా చేయించాలని, ప్రభుత్వ పశు బీమా కోసం దగ్గరలోని పశు వైద్య శాలలో సంప్రదించాలని పశు సంవర్ధక శాఖ జేడీ డాక్టర్ జి.నెహ్రూబాబు ఒక ప్రకటనలో కోరారు. ప్రైవేటు డెయిరీలకు పాలు పోసే పాడి రైతులు, ఆ డెయిరీ ప్రతినిధుల ద్వారా తప పాడి గేదెలకు బీమా చేయించి తద్వారా బీమా ప్రీమియం చెల్లిస్తున్నారన్నారు. ఒక్కోసారి బీమా కాల పరిమితి ముగిసే సమయానికి తిరిగి బీమా రెన్యూవల్ చేయించకపోవడం చేత సదరు పాడి గేదె మృతి చెందితే ఆ బీమా సెటిల్ అవ్వడం లేదన్నారు.

రైతు బజార్లలో ఆర్గానిక్ కూరగాయలు

భీమవరం(ప్రకాశం చౌక్): జిల్లాలో ఉన్న రైతు బజార్ల ద్వారా ఆర్గానిక్ కూరగాయలు, పండ్లు ప్రజలకు అందించేలా చర్యలు చేపట్టాలని కలెక్టరు పి.ప్రశాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. భీమవరంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రైతు బజార్ల నిర్వహణపై మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో భీమవరం, పాలకొల్లు, నరసాపురంలో ఉన్న రైతు బజార్‌లు వారంలో 7 రోజులు పూర్తి స్థాయిలో పనిచేసేలా చూడాలని, రైతు బజార్‌లో ఆర్గానిక్ కూరగాయలు, పళ్లు వర్మీ కంపోస్ట్, జీవామృతం వంటివి అందుబాటులో ఉండేలా స్టాల్స్ పది రోజులలో ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఉన్న ఏడు మినీ రైతు బజార్లు కూడా పనిచేసేలా అవసరమైన మరమ్మతులు పూర్తి చేసి వాటిని కూడా వారంలో ఏడు రోజులు పనిచేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతు సమావేశంలో మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు కె.సునీల్ కుమార్, ఉద్యానవన శాఖ ఏడీ ఏ.దుర్గేష్, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ ఆసరాతో మహిళా సాధికారత

చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు



పాలకోడేరులో మహిళలకు చెక్కు అందచేస్తున్న చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు, ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్, పీవీఎల్ నర్సింహరాజు



పెనుమంట్ర మండలం ఎస్.ఇల్లింద్రపర్రులో వైఎస్సార్ ఆసరా చెక్కు అందిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పాలకోడేరు: పేదరికం అనే రాక్షసిని సంహరించి 9 రోజులపాటు వైఎస్సార్ ఆసరా పండుగను చేసుకుంటున్నామని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. ఒక్కొక్క డ్వాక్రా సంఘం రూ.20 లక్షల రుణం తీసుకుని, చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ మహిళా సాధికారత సాధించాయని మహిళల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. మంగళవారం నాడు పాలకోడేరులో జరిగిన వైఎస్సార్ ఆసరా పండుగ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పాలకోడేరు మండలానికి రూ.14 కోట్లు ఆసరా పథకం కింద మంజూరైందన్నారు. గత ప్రభుత్వం రుణమాఫీ చేస్తానని, బ్యాంకుల్లో బంగారం తాకట్టు విడిపిస్తానని హామీ ఇచ్చి, అమలు చేయలేదన్నారు. మన జగనన్న ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా రూ.2500 కోట్లు మాఫీ చేసిందని ప్రసాదరాజు గుర్తుచేశారు. జగనన్న చేదోడు పథకంలో రూ.18,700, కుల వృత్తుల వారికి రూ.10 వేలు, వాహన మిత్ర పథకంలో ఆటో డ్రైవర్లకు రూ.10 వేలు సాయం అందించడం గొప్ప విషయమన్నారు. విద్యార్థులకు అమ్మ ఒడి, జగనన్న విద్యాదీవెన, ఫీజు రీయింబర్స్‌మెంట్, గోరుముద్ద పథకంలో పౌష్టికాహారం అందచేస్తున్నారన్నారు.

ఎన్నికల ముందు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాదయాత్రలో చేసిన వాగ్దానాల మేరకు మహిళలకు నవరత్నాలు అమలు చేసి సచివాలయాల ద్వారా అందిస్తున్నారని ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ పేర్కొన్నారు. మహిళల పేరునే ఇళ్ల పట్టాలు ఇవ్వడం విప్లవాత్మకమైన చర్యగా అభివర్ణించారు. డీసీసీబీ ఛైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు మాట్లాడుతూ చంద్రబాబు పాలనకు జగనన్న పాలనకు బేరీజు వేసుకోవాలని కోరారు. ఏనాడైనా చంద్రబాబు డబ్బులు వేశాడా? అన్ని ప్రశ్నించుకోవాలని, ఎవరి పాలన ఎలా ఉందో ఆలోచించాలన్నారు. పథకాల గురించి వివరించేందుకే మీటింగ్‌కు రమ్మన్నామని, గతంలో చంద్రబాబు బలవంతంగా మీటింగ్‌లకు తీసుకొచ్చేవాడని గుర్తుచేశారు. కేక్ కట్ చేసి, ముఖ్యమంత్రి జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ భూపతిరాజు సత్యనారాయణరాజు, దెండుకూరి వెంకట్రాజు, వైస్ ఎంపీపీలు ఆదాడ లక్ష్మీతులసి, సోడదాసి నరేష్, భూపతిరాజు వంశీకృష్ణంరాజు, కటిక శ్రీదేవి, పెన్మెత్స శ్రీనివాసరాజు, హరివర్మ, దుండి అశోక్‌బాబు, జేసీఎస్ మండల కన్వీనర్ పాలా రాధాకృష్ణ, గొట్టుముక్కల గోపాలకృష్ణంరాజు, సర్పంచ్‌లు ఇంజేటి మరియమ్మ, చింతపల్లి వెంకట రామరాజు, జంగం సూరిబాబు, బొల్లా శ్రీనివాస్, కడిమి లక్ష్మి, చెల్లబోయిన పాపారావు, దెందుకూరి వెంకటరాజు, పెన్మెత్స సీతారామరాజు, ఎంపీటీసీ కె.నాగలక్ష్మి, స్వాతి, పాలా జ్యోతి, కాటూరి శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ జగన్‌ను మరోసారి ఆశీర్వదించాలి: చెరుకువాడ

పెనుమంట్ర: చంద్రబాబు పాలనలో మహిళలు తాళి బొట్టులు తాకట్టుపెట్టుకొన్న పరిస్థితిని చూసి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చలించిపోయి వైఎస్సార్ ఆసరా పథకానికి రూపకల్పన చేసి వారికి అండగా నిలిచారని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. మంగళవారం పెనుమంట్ర మండలం మాముడూరు, ఎస్.ఇల్లింద్రపర్రు గ్రామాల్లో నిర్వహించిన సదస్సుల్లో వైఎస్సార్ ఆసరా చెక్కులను పంపిణీ చేశారు. నాడు ఇచ్చిన వాగ్దానం మేరకు ఇప్పటి వరకూ మూడు విడతలుగా వైఎస్సార్ ఆసరా నగదును మహిళల ఖాతాల్లో జమ చేసారన్నారు. మరో అయిదేళ్లు పాటు సీఎం జగన్ ముఖ్యమంత్రిగా కొనసాగేలా ఆడపడుచులు ఆశీర్వదించాలన్నారు. నేడు సీఎం జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్ని కొన్ని పత్రికలు వక్రీకరించి దుష్ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. మళ్లీ చంద్రబాబు అధికారంలోకి వస్తే సీఎం జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను నిలిపివేస్తారన్నారు. అమ్మ ఒడి, ఆసరా పథకాలతో పాటు అన్ని సంక్షేమ పథకాలు లంచాలు చెల్లించవలసిన అవసరం లేకుండానే లబ్ధిదారుల ఖాతాల్లో చేరుతున్నాయన్నారు. ఆయా ప్రాంతాల్లో జరిగిన కార్యక్రమాల్లో పెనుగొండ ఏఎంసీ ఛైర్‌పర్సన్ వెలగల వెంకట రమణ, జెడ్పీటీసీ కర్రి గౌరీ సుభాషిణి, ఎంపీపీ కర్రి వెంకట నారాయణ రెడ్డి(వాసు), మాజీ జెడ్పీటీసీ వీరవల్లి తాతాజీ, మాముడూరు సర్పంచ్ దేవేంద్రుడు, సర్పంచ్‌లు మట్టాకుమారి, కాకర రాజేశ్వరరావు, వన ం సూర్యనారాయణ, తమనంపూడి వీర్రెడ్డి, వెలగల ధర్మారెడ్డి, ఎంపీటీసీలు వాసంశెట్టి కిరణ్, కర్రి అనురాధ, వాండ్రు శాంతి కుమారి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగాలి

జిల్లా జాయింట్ కలెక్టర్ జేవీ మురళీ



మాట్లాడుతున్న జేసీ జేవీ మురళీ, చిత్రంలో ఆర్డీఓ దాసిరాజు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ డి.అఖిల

తాడేపల్లిగూడెం: రబీలో ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ జేవీ మురళీ ఆదేశించారు. మంగళవారం తాడేపల్లిగూడెం మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో రబీ ధాన్యం కొనుగోళ్లపై జిల్లా, డివిజన్, మండల, గ్రామ స్థాయి కొనుగోలు కమిటీలకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమంలో జేసీ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రైతుల నుంచి ధాన్యాన్ని మధ్యవర్తులు, దళారుల ప్రమేయం లేకుండా ఆరబెట్టి రైతు భరోసా కేంద్రాలకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలన్నారు. కనీస మద్దతు ధరతో ధాన్యం కొనుగోలు చేయడానికి అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ధాన్యంలో మట్టి, రాళ్లు, ఇసుక మొదలైనవి ఒక శాతం, కలుపు విత్తనాలు ఒక శాతం, దెబ్బ తిన్న, రంగు మారిన మొలకెత్తిన పురుగుపట్టిన ధాన్యం ఐదు శాతం, రంగుమారిన గింజలు వంటివి నిబంధనల ప్రకారం ఉండాలన్నారు. మద్దతు ధర కోసం ధాన్యాన్ని రైతులు రైతుభరోసా కేంద్రాలకు విక్రయించాలన్నారు. సంచులు, హమాలీలు, రవాణాకు కావాల్సిన వాహనాలను ఎవరికి వారే సమకూర్చుకుంటే ప్రభుత్వం నిర్దేశించిన సొమ్మును చెల్లిస్తుందన్నారు.

క్లుప్తంగా

మద్యం స్వాధీనం.. వ్యక్తి అరెస్టు



నిందితుడు, స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్లతో ఎస్ఈబీ అధికారులు

ఉండి: అక్రమంగా మద్యం కలిగిన వ్యక్తిని అరెస్టు చేసి మద్యం స్వాధీనం చేసుకున్నట్లు డీటీఎఫ్ ఎస్ఈబీ భీమవరం ఎస్సై ఎం.రామస్వామి చెప్పారు. ఎస్ఈబీ డీటీఎఫ్ అధికారులు చెరుకువాడలో రైల్వేగేట్ సమీపంలో అక్రమంగా మద్యం బాటిళ్లు కలిగి ఉన్న కట్టా ఏడుకొండలు అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని, అతని నుంచి ఏడు మద్యం క్వార్టర్ బాటిళ్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. గ్రామ వీఆర్వో ఎస్.చిన్నారావు పాల్గొన్నారు.

19 నుంచి టెన్త్ మూల్యాంకనం

ఏలూరు (ఆర్ఆర్‌పేట): పదో తరగతి పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం ఈ నెల 19 నుంచి 26 వరకు నిర్వహించనున్నట్లు ఏలూరు డీఈఓ ఎస్వీ రవిసాగర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి బోధనలో మూడేళ్ల సర్వీసు దాటిన ఉపాధ్యాయులను విధుల్లోకి తీసుకోవాల్సి ఉందని, ఈ మేరకు ఉపాధ్యాయుల వివరాలను సబ్జెక్టుల వారీగా సీనియారిటీ జాబితాను తయారు చేసి జిల్లా విద్యాశాఖాధికారి బ్లాగ్‌లో పొందుపరిచామన్నారు. జాబితాలో ఉపాధ్యాయుల సర్వీసు, బోధనా సబ్జెక్టు, సీనియారిటీల్లో సవరణలు ఉన్నా సవరణ అభ్యంతరాలను మాత్రమే లిఖిత పూర్వకంగా డీఈఓ కార్యాలయంలో ఈ నెల 10 లోగా అందజేయాలని కోరారు.

ఆటలకు వేళాయె

- ఉమ్మడి జిల్లాలో మేలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు
- 50 ప్రాంతాల్లో ఏర్పాటుకు క్రీడాభివృద్ధి సంస్థ చర్యలు
- కోచ్‌ల నియామకంతో ఆయా క్రీడల్లో ప్రత్యేక తర్ఫీదు
- ఏటా శిబిరాలతో ఆటలపై బాలబాలికల్లో ఆసక్తి

ఏలూరు రూరల్: పాఠశాలలకు ఈ నెలాఖరు నుంచి వేసవి సెలవులు ప్రకటించిన నేపథ్యంలో ఏడాది పొడవునా పుస్తకాలతో కుస్తీ పట్టిన విద్యార్థులు ఆటలతో సేద తీరనున్నారు. చదువు, మార్కులు, ఫలితాల ఒత్తిడి నుంచి పిల్లలకు విరామం ఇచ్చేందుకు తల్లిదండ్రులకు ఇదే సరైన సమయం. 45 రోజుల పాటు పాఠశాలలకు సెలవు ఇవ్వడంతో పిల్లలను మానసికంగా, శారీరకంగా బలోపేతం చేసేందుకు క్రీడలు ఎంతోగానో దోహదం చేస్తాయి. ఈ నేపథ్యంలో జిల్లా క్రీడాభివృద్ధి సంస్థ ఉమ్మడి జిల్లాలోని 50 ప్రాంతాల్లో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటోంది. ఏటా వేసవిలో నిర్వహిస్తున్న శిక్షణ శిబిరాల్లో ఆయా ఆసక్తి ఉన్న క్రీడల్లో మెలకులు నేర్చుకోవడం ద్వారా భవిష్యత్‌లో పిల్లలు ఉత్తమ క్రీడాకారులుగా ఎదిగేందుకు అవకాశాలు ఎక్కువే. నేడు పిల్లలు, పెద్దలు అభిమానించే క్రికెటర్ సచిన్ టెండుల్కర్, బ్యాడ్మింటన్ క్రీడాకారులు సైనానెహ్వాల్, కిదాంబి శ్రీకాంత్ తదితరులు వేసవి శిక్షణ శిబిరాల్లో సాధన చేసి వెలుగులోకి వచ్చిన వారే.

తల్లిదండ్రుల బాధ్యత

పిల్లలు ఏఏ క్రీడల పట్ల ఆసక్తిగా ఉన్నారో తల్లిదండ్రులు గుర్తించాలి. ఆ క్రీడ సురక్షితమా కాదా, వాటిని తమ పిల్లలు ఆడగలరో లేదో గ్రహించాలి. తర్వాత ఆ క్రీడలో అనుభజ్ఞుడైన కోచ్‌ను గుర్తించాలి. మానసిక, శారీరక స్థితిని కోచ్‌కు తెలియజేయాలి. దానికి అనుగుణంగా శిక్షణ ఇచ్చేలా ప్రణాళిక ఏర్పాటు చేసుకోవాలి. శిక్షణ పొందుతున్న పిల్లల మానసిక, శారీరక స్థితిని తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలి. శిక్షణ కాలంలో పిల్లలు బలహీనపడకుండా పౌష్టికాహారం అందించాలి. తీవ్రమైన ఉష్ణోగ్రతలను తట్టుకునేలా వారికి శక్తినిచ్చే పానియాలు అందుబాటులో ఉంచాలి. సాధనకు అనుకూలమైన పలచటి స్పోర్ట్స్ డ్రెస్, ఇతర పరికరాలు సమకూర్చాలి.

శిక్షణ శిబిరాల ఏర్పాటుకు చర్యలు

వేసవిలో పిల్లలకు శిక్షణ ఇచ్చేందుకు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారులు చర్యలు చేపట్టారు.



గత వేసవి శిబిరంలో ఏలూరు కస్తూరిబా పాఠశాలలో సాధన చేస్తున్న బాలికలు (ఫైల్)



ఏలూరులో వెయిట్ లిఫ్టింగ్‌లో సాధన చేస్తున్న క్రీడాకారులు

గత ఏడాది జిల్లా కేంద్రంతో పాటు 50 గ్రామీణ ప్రాంతాల్లో శిబిరాలను నిర్వహించగా, ఈ ఏడాది సైతం ఆయా ప్రాంతాల్లోనే శిబిరాలు కొనసాగించాలని నిర్ణయించారు. ఇందుకోసం స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అధికారులకు సెట్‌వెల్ సీఈఓతో పాటు జిల్లా చీఫ్ కోచ్ ప్రతిపాదనలు పంపించారు. అక్కడ నుంచి ఆదేశాల వెలువడిన వెంటనే శిక్షణ శిబిరాలు ప్రారంభించేందుకు ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే పలువురు పీఈటీ, పీడీ, సీనియర్ క్రీడాకారుల నుంచి దరఖాస్తులను ఆహ్వానించింది. ఆటస్థలాలు సిద్ధం చేయడంతో పాటు శిక్షకులకు గౌరవ వేతనం అందించేందుకు ప్రయత్నిస్తోంది. నెల రోజుల పాటు నిర్వహించే ఈ శిబిరాల్లో అవసరమైన క్రీడాపరికరాలు ఉచితంగా అందించనున్నారు. ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం ఈ శిబిరాల్లో శిక్షణ ఇస్తారు. శిక్షణ పూర్తి చేసుకున్నవారికి పోటీలు నిర్వహించి సర్టిఫికెట్లు అందజేస్తారు.

ప్రతిపాదనలు పంపించాం



వేసవి శిక్షణ శిబిరాల ఏర్పాటుకు శాప్ అధికారులు ప్రపోజల్స్ పంపించాలని ఆదేశించారు. స్పోర్ట్స్ రిక్వైర్‌మెంట్, సదుపాయల కోసం ప్రతిపాదనలు పంపించాం. గత ఏడాది మాదిరి శిబిరాలు నిర్వహించాలని ప్రయత్నిస్తున్నాం. ఆసక్తి గల శిక్షకుల నుంచి దరఖాస్తులు ఆహ్వానించాం. ప్రభుత్వ ఆదేశాల రాగానే శిబిరాలు ఏర్పాటు చేసి శిక్షణ ఇస్తాం.

– బి.శ్రీనివాసరావు, జిల్లా చీఫ్ కోచ్

ప్రతిభ గుర్తించి ప్రోత్సహిస్తున్నాం



చదువులతో పాటు ఆటల్లోనూ పిల్లలు ప్రతిభ చూపుతున్నారు. వీరిని గుర్తించి ఆటలపై ఆసక్తి కలిగేలా ప్రోత్సహిస్తున్నాం. వారికి మరింత శిక్షణ ఇవ్వడం ద్వారా నైపుణ్యాలు పెరిగి ఉత్తమ క్రీడాకారులుగా ఎదుగుతున్నారు. కొన్నేళ్ళుగా ఏలూరు కస్తూరిబా బాలికల పాఠశాలలో బాస్కెట్‌బాల్‌లో శిక్షణ ఇస్తున్నాం. ఇక్కడ శిక్షణ పొందిన వారు జాతీయ, రాష్ట్ర పోటీల్లో ప్రతిభ చూపారు.

– కె.మురళీకృష్ణ, పీఈటీ, ఏలూరు

శిబిరాల్లో శిక్షణ బాగుంటుంది



నేను పాఠశాల స్థాయి నుంచే వేసవి క్రీడా శిక్షణ శిబిరాలకు వస్తున్నాను. నెలరోజుల పాటు ఉచితంగా శిక్షణ తీసుకున్నాను. నాకు వెయిట్‌లిఫ్టింగ్‌పై ఆసక్తితో జిల్లా కోచ్ రమేష్ ఆధ్వర్యంలో ఏలూరు ఇండోర్ స్టేడియంలో శిక్షణ తీసుకున్నాను. రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో సైతం పాల్గొన్నాను. శిక్షణ శిబిరాల్లో నచ్చిన ఆటలో మెలకువలను నేర్చుకుని నిరంతర సాధనతో రాణించవచ్చు.

– దీపా నయోమీ, వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారిణి, ఏలూరు

21 రోజులు శిక్షణ ఇస్తాం



నేడు జాతీయ, అంతర్జాతీయ క్రికెటర్లు చిన్నప్పుడు వేసవి శిక్షణ శిబిరాల్లో మెలకువలు నేర్చుకున్నవారే. ఏటా జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మే నెలలో శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నాం. బాలురకు ఏలూరు సీఆర్ఆర్ కళాశాల, ఆశ్రం కళాశాల, భీమవరంలో ఏర్పాటు చేస్తున్నాం. దేవరపల్లిలో బాలికలకు సుమారు 21 రోజుల పాటు శిక్షణ ఇస్తాం. తర్వాత సర్టిఫికెట్లు ఇస్తాం.

– వీవీఎస్ఎం శ్రీనివాసరాజు, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి

క్రీడల అసోసియేషన్ల ఆధ్వర్యంలోనూ..

ఏలూరు అల్లూరి సీతారామరాజు స్టేడియం, ఇండోర్ స్టేడియం శిక్షణ శిబిరాలకు ప్రధాన కేంద్రంగా మారనున్నాయి. ఒక్కడ పనిచేస్తున్న కోచ్ ఆధ్వర్యంలో అథ్లెటిక్స్, వాలీబాల్, బాస్కెట్‌బాల్, జిమ్నాస్టిక్స్, తైక్వాండో, స్కేటింగ్‌లలో శిక్షణ కొనసాగనున్నాయి. ఏలూరు భిశ్వనాథ్ భర్తియా స్విమ్మింగ్ పూల్‌లో కోచ్ గణేష్ పిల్లలకు శిక్షణ అందిస్తున్నారు. ఇందుకోసం కొంత ఫీజు చెల్లించాల్సి ఉంది. మరోపక్క జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఏలూరు, కొవ్వూరు, భీమవరంలో శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయనుంది. ఇదే కోవలో బాస్కెట్‌బాల్, చెస్, కరాటే, కుంగ్‌ఫూ, వాలీబాల్, హ్యాండ్‌బాల్, కబడ్డీ, బ్యాడ్మింటన్, టెన్నిస్ అసోసియేషన్లు సైతం గ్రామాలు, నగరాల్లో శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు సిద్ధపడుతున్నాయి.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

ONE SITTING

■ **ONE SITTING :** 10th, 12th, B.A.,B.Com., B.Sc., M.A., M.Com., M.Sc., B.Ed., BBA., BCA., MBA., MCA., Nursing, Pharmacy, Dip invet, B.Tech from Recog. University in INDIA (For Discontinued) Exam in April. Cont : 73383 76874 [R-968]

Real Estate

FOR SALE

■ సోడా గ్యాస్ 9KGలు సిలిండర్ 200రూ" 18KGలు 400రూ" పెద్ద సాయిబాబా గుడి రోడ్ మైపెస్పార్ పార్టీ ఆఫీస్ ఎదురుగా కోకోకోలా డిపో వద్ద పాలకొల్లు. ఆక్సిజన్, సిలిండర్స్ లభించును. ఫుల్ సప్లై. ఫోన్: 7661949479 [HA-11]

HOUSE FOR SALE

■ ఏలూరు శ్రీ బాలాజీ హౌసింగ్ సొసైటీ పోలీస్ కాలనీ దగ్గరలో DUPLEX HOUSES, NORTH,WEST FACING క్లియర్ టైటిల్ తో అమ్మకమునకు కలవు.సంప్రదించండి. 99488 47689,95535 11126 [P-775]

Services

■ అతి తక్కువ వడ్డీతో ఇల్లు, వ్యక్తిగత టేక్ ఓవర్, మార్టిగేజ్ లోన్స్ కలవు. CIBIL స్కోర్ తక్కువ ఉన్న ఫైనాన్స్ ఇవ్వబడును. ఏజెంట్లు కావలెను. ✆ 9115551443. [T-04]

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999 [B-781953]

■ బంగారము బ్యాంకులలో, ప్రైవేట్, ఫైనాన్స్‌లలో తనఖాలలో ఉన్నవి మాత్రమే విడిపించి కొనబడును. వేలంలో ఉన్న బంగారం విడిపించి తక్కువ గడువు తోటి తనఖా ఇవ్వబడును. ✆ : 73966 71666 [R-5769]

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299 [B-2340]

■ బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్ ✆ 99 12 72 1888 [B-1193780]

Wanted

■ ఇంటి దగ్గర ఉండి బరువు తగ్గుతూ పార్ట్‌టైమ్, ఫుల్ టైమ్ ఉద్యోగ అవకాశానికి స్త్రీ-పురుషులు ఆసక్తి గలవారు క్రింద ఇచ్చిన ఫోన్ నెంబర్‌కు సంప్రదించగలరు. కాంటాక్ట్: 8985466132 [P-1214873]

■ ప్రముఖ ఆగ్రో సంస్థ నందు ఇంటివద్దనే ఉండి జాబ్ చేయుటకు స్త్రీ/పు॥ కావలెను. పార్ట్ టైం స్త్రీలకు ప్రత్యేకంగా జీతం॥ 18000/- జెన్యూన్ జాబ్. మొబైల్ ఫ్రీ. 73869 73420 [G-6646]

■ **Wanted Fresh Graduates.** Male Below 25 Years Fluent in English For Medical Rep Post. Package : 23000 Per Month. Cont : 79090 41761, 98490 91550. [NA-21919]

■ 15 సం॥లుగా విజయవంతంగా నడుస్తున్న మా సంస్థలో పనిచేయుటకుM/Fఅభ్యర్థులు కావలెను. విద్యార్హత : 10th ఆపైన, ఇన్‌కం : 15-20వేలు. రూం+ఫుడ్ ఫ్రీ. 93812 74704, 63047 87951. [NA-10514]

■ తణుకు ఫ్యాక్టరీ నందు పని చేయుటకు సెక్యూరిటీ గార్డులు 25 మంది కావలెను. డ్యూటీ: 8 గం, వీక్లీ ఆఫ్, జీతం: 12,500/- PF & ESI. ✆ 96768 89600, 95509 89842 [B-1165920]

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. జీతం॥ 15000+ ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-795300]

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారాని ₹3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. 9573633520, 9059633520 [M-1190662]

■ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీవసతి + భోజనం. జీతం: 16k - 18k ఎజెంట్ కమీషన్ 6K. ఫోన్: 9640258899 [HA-1164]

■ మ్యాన్ పవర్ & సెక్యూరిటీ ఫీల్డ్‌లలో అనుభవం ఉన్న ఫీల్డ్ ఆఫీసర్స్ కావలెను. (ప్రాఫిట్‌లో షేర్ ఇవ్వబడును). Mega Group Man Power & Security (AP & TS). Contact : 70326 10569, 70931 25169. [NA-5476]

■ **Wanted Teachers** (CBSE), NEET & JEE Faculty, Sal: 12-15 Lakhs, Exp. Candidates, Send C.V. info@dheeranchinnamalaischool.ac.in, Dheeran Chinnamalai School & Academy, Krishnagiri (Dist),Tamilnadu, 9442882228. [T-1201063]

గమనిక

సాక్షి తెలుగు దిన పత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటన దారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మట్టి అక్రమ తవ్వకాలపై స్పందనలో ఫిర్యాదు

ప్రొక్లెయిన్‌తో సహా మాయమైన జనసేన నాయకుడు



గుణ్ణంపల్లిలో మట్టి అక్రమ తవ్వకాలు జరిగిన ప్రాంతం

ద్వారకాతిరుమల: గుణ్ణంపల్లి వద్ద పోలవరం కుడి కాలువ గట్టును కొల్లగొడుతున్న మట్టి మాఫియాపై చర్యలు తీసుకోవాలంటూ భీమడోలు మండలం అన్నేవారిగూడెంకు చెందిన కుక్కల వెంకటేశ్వరరావు సోమవారం కలెక్టర్‌కు స్పందనలో ఫిర్యాదు చేశాడు. ఈ అక్రమ తవ్వకాలపై పత్రికల్లో కథనాలు ప్రచురితం కావడంతో మట్టి మాఫియాలో కీలకపాత్ర పోషిస్తున్న భీమడోలు మండలానికి చెందిన జనసేన నాయకుడు పొక్లెయిన్‌తో సహా మాయమయ్యాడు. వివరాలు ప్రకారం.. కొందరు అక్రమార్కులు గుణ్ణంపల్లిలోని పోలవరం కుడి కాలువ గట్టును ఇష్టారాజ్యంగా తవ్వి, మట్టిని అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. కళ్లముందే గత కొన్నాళ్లుగా ఈ వ్యవహారం జరుగుతున్నా సంబంధిత అధికారులు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం. ఇదిలా ఉంటే గుణ్ణంపల్లి, పెరుగుగూడెం వద్ద పోలవరం కుడి కాలువ గట్టును పొక్లెయిన్ల సహాయంతో తవ్వి, నిత్యం వందలాది టిప్పర్ల మట్టిని బయటకు తరలించేస్తున్నారని వెంకటేశ్వరరావు స్పందన ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఒక్కో టిప్పర్ మట్టిని రూ. 5 వేలకు అమ్ముతున్నారని, దీని వల్ల ప్రభుత్వానికి కోట్లాది రూపాయలు మేర నష్టం వాటిల్లుతోందన్నాడు. కాలువ గట్టును తవ్వేయడం వల్ల భవిష్యత్తులో చుట్టుపక్కల గ్రామాలు, పొలాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందన్నాడు. మట్టి అక్రమ రవాణాకు వినియోగిస్తున్న టిప్పర్లు గ్రామాల్లోని ఇరుకు రోడ్లలో వేగంగా వెళ్లడం వల్ల ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని పేర్కొన్నాడు. సంబంధిత అధికారులకు ఈ విషయాలు తెలిసినా.. ఏమీ తెలియనట్టు వ్యవహరిస్తున్నారని, ఇప్పటికైనా అధికారులు మట్టిమాఫియాకు అడ్డుకట్ట వేయాలని వెంకటేశ్వరరావు ఫిర్యాదులో కోరాడు.

ఆగమ విద్యార్థులు.. అర్చకులుగా స్థిరపడాలి



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న అర్చక ట్రినింగ్ అకాడమీ డైరెక్టర్ రాజగోపాల చక్రవర్తి

ద్వారకాతిరుమల: ఆగమ విద్యను పూర్తి చేసిన విద్యార్థులు అర్చకులుగా స్థిరపడి హిందూ మత అభివృద్ధికి కృషి చేయాలని అర్చక ట్రైనింగ్ అకాడమీ డైరెక్టర్ రాజగోపాల చక్రవర్తి అన్నారు. శ్రీవారి దేవస్థానం ఆగమ పాఠశాలలో అర్చక ట్రైనింగ్ అకాడమీ, ద్వారకాతిరుమల దేవస్థానం సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజుల వైఖానస ఆగమ అర్చక శిక్షణ తరగతులను మంగళవారం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆగమ విద్యార్థులకు రాజగోపాల చక్రవర్తి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. హిందూ మతానికి అర్చకులు దిక్సూచి అన్నారు. అర్చక వృత్తి ఎంతో పవిత్రమైందని, సమాజంలో అర్చకులకు అత్యంత ప్రాధాన్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ పి.నటరాజరావు, ఆగమ సలహాదారు కందవల్లి సూర్యనారాయణ చార్యులు, స్థానిక ఆగమ పాఠశాల ప్రిన్సిపల్ డి.వంశీకృష్ణ, శ్రీవారి దేవస్థానం అర్చకులు పాల్గొన్నారు.

సీసీఎస్ నుంచి పరారైన దొంగ అరెస్టు

నూజివీడు: పట్టణంలోని సీసీఎస్ నుంచి గతనెల 30వ తేదీ రాత్రి పరారైన దొంగ పఠాన్ సలార్‌ఖాన్ ఎట్టకేలకు పోలీసులకు చిక్కాడు. నూజివీడు మండలం జంగంగూడెం, చాట్రాయి మండలాల్లోని ఆలయాల్లో ఆభరణాల చోరీ ఘటనల్లో సలార్ ఖాన్‌ను అదుపులోకి తీసుకుని సీసీఎస్‌లో ఉంచి విచారిస్తుండగా పోలీసుల కళ్లుగప్పి పరారయ్యాడు. దీంతో పోలీసు ఉన్నతాధికారులు హుటాహుటిన మూడు పోలీసు బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. హోంగార్డుకు చెందిన ద్విచక్ర వాహనంపై పరారైన దొంగ విస్సన్నపేట, సత్తుపల్లి, జంగారెడ్డిగూడెం, రాజమండ్రిల మీదుగా శ్రీకాకుళం వరకు వెళ్లినట్లు తెలిసింది. మరల అక్కడి నుంచి తిరిగి వస్తుండగా దేవరపల్లి వద్ద పోలీసులకు పట్టుబడ్డాడు. అక్కడి నుంచి వెంటనే నూజివీడుకు తరలించారు. దొంగ దొరకడంతో పోలీసు అధికారులు ఊపిరిపీల్చుకున్నారు.

నేటి నుంచి కెమిస్ట్రీ, హిస్టరీ మూల్యాంకనం

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన కెమిస్ట్రీ, హిస్టరీ సబ్జెక్టులకు సంబంధించిన జవాబు పత్రాల మూల్యాంకనాన్ని నగరంలోని కోటదిబ్బ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో బుధవారం నుంచి ప్రారంభించనున్నట్లు ఇంటర్మీడియట్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణాధికారి కె.చంద్రశేఖరబాబు మంగళవారం తెలిపారు. జిల్లాలోని జూనియర్ కళాశాలల ప్రిన్స్‌పాల్స్ వారి కళాశాలల నుంచి ఈ రెండు సబ్జెక్టులకు చీఫ్ ఎగ్జామినర్, ఎగ్జామినర్లుగా నియమితులైన ప్రతి జూనియర్ లెక్చరర్‌ను రిలీవ్ చేయాలన్నారు. రిలీవ్ అయిన జూనియర్ లెక్చరర్లు బుధవారం ఉదయం 10 గంటలకు ఏలూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలోని తమ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. అలాగే సబ్జెక్ట్‌ల నుంచి స్క్రూటినైజర్లుగా నియమితులైన జూనియర్ లెక్చరర్లను కూడా ప్రిన్స్‌పాల్స్ రిలీవ్ చేయాలని, రిలీవ్ అయిన జూనియర్ లెక్చరర్లు ఈ నెల 6వ తేదీన తమ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు రిపోర్ట్ చేయాలని సూచించారు.

ఉత్తమ వాలీబాల్ క్రీడాకారుడిగా శరత్‌కుమార్




వాలీబాల్ టోర్నమెంట్‌లో ఇచ్చిన ధ్రువీకరణపత్రం, మెమెంటోతో శరత్‌కుమార్

ఆగిరిపల్లి: కేరళ రాష్ట్రంలో జరిగిన ఆలిండియా సివిల్ సర్వీస్ వాలీబాల్ టోర్నమెంట్ 2022-23 సంవత్సరానికి సంబంధించిన పోటీల్లో మండలంలోని కృష్ణవరం సచివాలయానికి చెందిన డిజిటల్ అసిస్టెంట్ బండారు శరత్‌కుమార్ ఉత్తమ వాలీబాల్ ప్లేయర్‌గా ఎంపికయ్యాడు. కేరళ రాష్ట్రంలో గత నెలలో జరిగిన ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన శరత్‌కుమార్‌కు ధ్రువీకరణ పత్రం, మెమెంటో ఇచ్చి సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు సచివాలయ సిబ్బంది, అధికారులు శరత్‌కుమార్‌ను అభినందించారు.

మినీవ్యాన్ దగ్ధం కేసులో వ్యక్తికి రిమాండ్

ఆగిరిపల్లి: అప్పు తిరిగి ఇవ్వలేదని మినీ వ్యాన్‌ను దగ్ధం చేసిన కేసులో నిందితుడిని అరెస్టు చేసినట్లు ఎస్సై ఎన్.చంటిబాబు మంగళవారం చెప్పారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఈదరకు చెందిన బత్తుల మనోజ్‌కుమార్ ఆటోను కిరాయికి నడుపుని జీవనం సాగిస్తున్నాడు. తన అవసరాల నిమిత్తం వడ్లమానుకు చెందిన రెడ్డి పూర్ణచంద్రరావు నుంచి రూ.5 వేలు అప్పు తీసుకున్నాడు. అప్పు తిరిగి చెల్లించకపోవడంతో పూర్ణచంద్రరావు మనోజ్‌కుమార్‌ను కులం పేరుతో దూషించడమే కాకుండా అతని వద్ద ఉన్న ఆటోను వడ్లమాను తీసుకువెళ్లి పెట్రోల్ పోసి దగ్ధం చేశాడు. దీనిపై బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. నూజివీడు డీఎస్పీ ఈ.అశోక్‌కుమార్‌గౌడ్ దర్యాప్తు చేసిన అనంతరం పూర్ణచంద్రరావును అరెస్టు చేసి నూజివీడు కోర్టులో హాజరుపరచగా, రిమాండ్ విధించినట్లు ఎస్సై తెలిపారు.

విద్యుదాఘాతానికి పొగాకు కౌలు రైతు మృతి




దారం ఆంజనేయులు మృతదేహం

కొయ్యలగూడెం: వేదాంతపురం గ్రామంలో విద్యుదాఘాతానికి గురై పొగాకు కౌలు రైతు మృతి చెందాడు. వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన దారం ఆంజనేయులు (35) సోమవారం రాత్రి తన ఇంట్లోని ఓ గదిలో పొగాకు కావు వేస్తుండగా పైన సీలింగ్ ఫ్యాన్‌కు చేయి తగలడంతో విద్యుత్ షాక్‌కు గురై పడిపోయాడు. గదిలో కావు వేస్తున్న సమయంలో చెమట పట్టి తడిసిన దుస్తులతో ఉండటంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. స్థానికులు హుటాహుటిన జంగారెడ్డిగూడెం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి అతనిని తరలించగా అప్పటికే ఆంజనేయులు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడు మూడు ఎకరాలు కౌలుకు తీసుకుని నాటు పొగాకు సాగు చేస్తున్నాడు. ఆంజనేయులు మృతితో భార్య, ఇద్దరు పిల్లలు కన్నీరుమున్నీరుగా విలపించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జీజే విష్ణువర్ధన్ చెప్పారు.

అభాగ్యులపై 'వాత్సల్యం'

- మిషన్ వాత్సల్య పథకంతో బాలలకు ఆర్థిక చేయూత
- ఈ నెల 15లోగా దరఖాస్తు చేసుకోవాలి



పెదవేగి: విధి వంచనకు గురై ఎటువంటి ఆదరణ లేక అభాగ్యులుగా మిగిలిన పిల్లలకు విద్య, వైద్య అవసరాలను తీర్చేందుకు 'మిషన్ వాత్సల్య' పథకం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థికసాయం అందిస్తున్నాయి. నిరాదరణ, పేదరికం కారణంగా ఏ ఒక్క విద్యార్థి చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతో ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు. జిల్లాలో ఉన్న అనాథలు, అభాగ్యులు, తల్లిదండ్రులు కోల్పోయిన వారు, తల్లిదండ్రులు దూరమైన వారు పాక్షిక అనాథలు (తల్లి లేక తండ్రిని కోల్పోయినవారు), విడాకులు పొందిన తల్లిదండ్రులు ఉన్నవారు, కుటుంబం వదిలేసిన, తల్లిదండ్రులు ప్రాణాంతక వ్యాధి బారినపడినా, పేదరికంతో ఇంటి పెద్దను కోల్పోయినా పరిశీలించి బాలల న్యాయ ఆదరణ, సంరక్షణ చట్టం-2015 తాత్కాలికంగా నిలిపివేస్తారు. ప్రకారం ఇల్లులేని పిల్లలకు ప్రకృతి వైపరీత్యానికి గురైన బాల కార్మికులు, అక్రమ రవాణా, దాడులకు గురైన బాలలు, బాల యాచకులు, హెచ్ఐవీ బాధిత, పీడిత బాలలు, దివ్యాంగులకు మిషన్ వాత్సల్య పథకం ద్వారా వారి అభివృద్ధికి ఒక్కొక్కరికి నెలకు రూ.4 వేలు చొప్పున ఆర్థిక సాయం అందించనున్నారు.

వార్షికాదాయం పరిమితి..

గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబ సంవత్సర ఆదాయం రూ.72 వేలు, పట్టణ ప్రాంతాల్లో రూ.36 వేలు మించరాదు. జేజే బోర్డు, బాలల సంక్షేమ కమిటీ కోర్టు లిఖితపూర్వకంగా నమోదు చేసిన కారణాల ఆధారంగా అవసరాన్ని బట్టి స్పాన్సర్‌షిప్ పొడిగించవచ్చు. స్పాన్సర్‌షిప్ అందుకుంటున్న బాలలను ఏదైనా వసతిగృహం, బాలల సదనంలో చేర్పించిన తర్వాత సహాయం నిలిపివేస్తారు. ప్రత్యేక అవసరాలు కలిగిన బాలల విషయంలో మినహా పాఠశాలలకు వెళ్లే వారు పాఠశాల హాజరు 30 రోజులకు పైగా సక్రమంగా లేదని తేలినా పరిశీలించి తాత్కాలికంగా నిలిపివేస్తారు.

దరఖాస్తునకు జతచేయాల్సిన పత్రాలు ఇవే

బాలుడి/బాలిక జనన ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, తల్లి ఆధార్ కార్డు, తండ్రి ఆధార్ కార్డు, తల్లి, తండ్రి డెత్ సర్టిఫికెట్, గార్డియన్ ఆధార్, రేషన్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, బాలుడు, బాలిక పాస్‌పోర్టు సైజు ఫొటో, స్టడీ సర్టిఫికెట్, ఆదాయ ధ్రువీకరణ పత్రం, బ్యాంకు అకౌంట్ వివరాలు, బాలుడు లేదా బాలిక వ్యక్తిగత అకౌంట్ లేక తల్లి తండ్రి సంరక్షకులతో కలిసిన జాయింట్ బ్యాంక్ అకౌంట్.

దరఖాస్తుల పరిశీలన ఇలా..

సీడీపీఓ కార్యాలయానికి అందిన దరఖాస్తులన్నింటినీ మండల స్థాయి స్క్రూటినీ కమిటీ (ఎంఆర్, ఎంఈఓ, సూపర్‌వైజర్) దరఖాస్తులను నిశితంగా పరిశీలించి అర్హత కలిగి వారిని ఎంపిక చేసిన ప్రతి దరఖాస్తుపై కమిటీ సభ్యులందరూ సంతకం చేసిన తరు వాత సదరు మీటింగ్ మినిట్స్‌తో పాటు దరఖాస్తులన్నిటిని జిల్లా మహిళా శిశు సంక్షేమ సాధికారత అధికారి కార్యాలయానికి సమర్పిస్తారు.

కారు బోల్తా.. విద్యార్థిని దుర్మరణం

- మరో నలుగురికి తీవ్ర గాయాలు
- ఇద్దరి పరిస్థితి విషమం
- అందరూ నర్సాపురం ఇంజినీరింగ్ విద్యార్థులే
- కాకినాడ బీచ్‌కు వెళ్లి తిరిగొస్తుండగా కొమానపల్లి వద్ద హైవేపై ప్రమాదం



బోల్తా పడిన కారు



సంఘటన స్థలంలో పోలీసులు

ముమ్మిడివరం: కారు అదుపు తప్పి బోల్తా పడిన ఘటనలో ఒక విద్యార్థిని మృతి చెందింది. నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ముమ్మిడివరం మండలం కొమానపల్లి వద్ద 216 జాతీయ రహదారిపై మంగళవారం సాయంత్రం ఈ ప్రమాదం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం స్వర్ణాంధ్ర ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ నాలుగో సంవత్సరం చదువుతున్న టి.మమత (కానూరు), ఎం.సూర్యసాయి (పెనుమాధవరం), ఎస్.జయశ్రీ (చిక్కాల), ఆర్.డానియేల్ (సఖినేటిపల్లి), కె.నిఖిత (గుడిమళ్ల) మంగళవారం ఉదయం కారులో కాకినాడ బీచ్‌కు వెళ్లారు. సాయంత్రం తిరిగి వస్తుండగా కొమానపల్లి వద్ద వారి కారు అదుపు తప్పి, పల్టీలు కొట్టి, పక్కనే ఉన్న పాకలోకి దూసుకుపోయింది. ప్రమాదంలో ఎస్.నిఖిత (20) అక్కడికక్కడే మృతి చెందింది. కారు నడుపుతున్న సూర్యసాయి, మరో ముగ్గురు విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిలో ఆర్.డానియేల్, జయశ్రీ పరిస్థితి విషమంగా ఉంది. వీరిని కాకినాడ జీజీహెచ్‌కు తరలించారు. నిఖిత మృతదేహానికి పంచనామా నిర్వహించి ముమ్మిడివరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఎస్సై కె.సురేష్‌బాబు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

రబీలో ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు

- జిల్లాలో 364 కొనుగోలు కేంద్రాలు
- 8.73 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యం
- పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శివరామప్రసాద్


జిల్లా మేనేజర్ శివరామప్రసాద్

తణుకు: రబీలో ధాన్యం సేకరణకు సంబంధించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ టి.శివరామప్రసాద్ అన్నారు. పౌరసరఫరాల సంస్థ ఆధ్వర్యంలో తణుకు మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. తణుకు, ఇరగవరం, అత్తిలి మండలాల పరిధిలోని వ్యవసాయ శాఖ, పౌరసరఫరాలు, సహకార శాఖలోని సిబ్బందికి ధాన్యం కొనుగోళ్లలో సాంకేతిక ఇబ్బందులు పరిష్కారంపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది రబీ ధాన్యం కొనుగోలు చేసేందుకు జిల్లాలో 364 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ప్రస్తుత రబీ సీజన్‌లో 2.13 లక్షల ఎకరాల్లో వరి సాగుచేయగా 63 వేల మంది రైతుల నుంచి 8.73 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. రైతులకు మద్దతు ధర అందించేందుకు కృషి చేస్తున్నామని సాధారణ రకానికి క్వింటాలుకు రూ. 2040, ఏ గ్రేడ్ రకానికి రూ. 2060 చొప్పున ధర నిర్ణయించినట్లు చెప్పారు. గోనె సంచుల కొరత లేకుండా ప్రస్తుత రబీ సీజన్‌లో 61 లక్షల సంచులు సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. గత ఖరీఫ్ సీజన్‌లో 3.76 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించి రూ. 768 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పీఎస్‌డీ ప్రసాద్, ఆయా మండలాలకు చెందిన వ్యవసాయశాఖ అధికారులు, వీఆర్వోలు, రైతు భరోసా కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం


వీకర్స్‌కాలనీ అర్బన్ హెల్త్ సెంటర్‌లో మహిళలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

తాడేపల్లిగూడెం (టీఓసీ): గర్భస్థ శిశువుకు లింగ నిర్ధారణ చేయడం చట్టరీత్యా నేరమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్స్ టి.వెంకట లక్ష్మి, జి.బేబి, ఎం.సుజాతలు అన్నారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మంగళవారం తాడేపల్లిగూడెం పట్టణంలో వీకర్స్ కాలనీ అర్బన్ హెల్త్ సెంటర్‌లో బాల్య వివాహాలు,లింగ నిర్ధారణ నియంత్రణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వీకర్స్‌కాలనీ అర్బన్ హెల్త్ సెంటర్ డాక్టర్ శ్రావ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్స్ టి.వెంకట లక్ష్మి, జి.బేబి, ఎం.సుజాతలు మాట్లాడుతూ 18ఏళ్ల లోపు బాలికలకు వివాహాలు చేయరాదని సూచించారు. ఆ విధంగా వివాహం చేస్తే చర్యలు తప్పక ఉంటాయన్నారు. గర్భస్థ శిశువుకు లింగనిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరీత్య నేరమని, శిక్షలు గురించి వివరించారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆశాలు, హెల్త్ స్టిబంది పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణాలను త్వరితగతిన ప్రారంభించాలి


మాట్లాడుతున్న ఇన్‌ఛార్జ్ ఎంపీడీవో వేణుగోపాల్

తాడేపల్లిగూడెం రూరల్: మండలంలోని 21 లే అవుట్‌ల్లో 626 ఇంటి నిర్మాణాలను త్వరితగతిన ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఇన్‌చార్జ్ ఎంపీడీవో వీ.ఎస్.వేణుగోపాల్ అన్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ మండలానికి 3081 ఇళ్లు మంజూరు కాగా, ఇప్పటి వరకు 1635 ఇళ్లు పూర్తయ్యాయన్నారు. మరో 768 ఇళ్లు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. ఇంకా ప్రారంభించని 626 ఇళ్ల ను ప్రజాప్రతినిధులు, ఇంజనీరింగ్ సిబ్బంది సమన్వయంతో లబ్ధిదారులను ప్రోత్సహించాలన్నారు. నాడు-నేడులో పెండింగ్ పనులను వెనువెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో హౌసింగ్ ఏఈ వైవి.వెంకట్రావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ముత్యాలమ్మతల్లికి వెండి బహూకరణ


ముత్యాలంబపురం శ్రీముత్యాలమ్మ వారి ఆలయానికి వెండి విరాళంగా అందజేస్తున్న దృశ్యం

తాడేపల్లిగూడెం రూరల్: మండలంలోని ముత్యాలంబపురం ముత్యాలమ్మ తల్లి వెండి చీర తయారీ నిమిత్తం మంగళవారం తాడేపల్లిగూడెం పట్టణానికి చెందిన వెలగ సుబ్బారావు కుమారుడు వెలగ శ్రీరామ్మూర్తి వంద గ్రాముల వెండిని బహూకరించారు. ఈ సందర్భంగా దాతలకు వేదాశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ మాకా బాలాజీ, ఆలయ కార్యనిర్వహణాధికారి పి.హరేరాంప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ హరిబాబు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

భారీ అన్నసమారాధనలు


పట్టణంలో రామాలయం వద్ద అన్నసమారాధన దృశ్యం

తాడేపల్లిగూడెం (టీఓసీ): శ్రీరామ నవమి పురస్కరించుకొని పట్టణంలో పలు ప్రాంతాల్లో గొల్లగూడెం పురాతన రామాలయం, సాలిపేట రామాలయం, పాతూరు వినాయకుడి గుడి సమీపంలోని రామాలయం, ఇతర రామాలయాలు వద్ద ఆలయ కమిటీల ఆధ్వర్యంలో భారీ అన్నసమారాధనలు జరిగాయి. భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించారు. తొలుత ఆలయాలు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీసీ సామాజిక భవనానికి స్థలం కేటాయించాలి


జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

తాడేపల్లిగూడెం (టీఓసీ): బీసీ కులాలకు కమ్యూనిటీ హాల్ నిర్మించుటకు తాడేపల్లిగూడెం పట్టణ పరిధిలో స్థలం కేటాయించాలని కోరుతూ జిల్లా బీసీ సంక్షేమ సంఘం వారిచే జిల్లా కలెక్టర్‌కు మంగళవారం భీమవరంలో వినతిపత్రం సమర్పించారు. వివరాలను బీసీ నాయకులు తాడేపల్లిగూడెంలో వెల్లడించారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గం పరిధిలో జనాభాలో అరవై శాతం బీసీల్లో ఇరవై రెండుకులాలకు చెందిన రెండులక్షల పై చిలుకు జనాభా నివశిస్తున్నట్లు తెలిపారు. కమ్యూనిటీ హాలు అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో వర్తనపల్లి కాశీ, కేశవభట్ల విజయ్, బీసీ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

ఆకుతీగపాడులో ఆరోగ్య పరీక్షలు


ఆకుతీగపాడులో ఆరోగ్యపరీక్షల్లో పాల్గొన్న పీహెచ్‌సీ డాక్టర్లు, సిబ్బంది

పెంటపాడు: వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లో భాగంగా మంగళవారం ముదునూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆకుతీగపాడు గ్రామంలో రోగులకు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు చేశారు. డాక్టర్ ఎస్వీ రమణ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ చిన్నారులు, గ్రామంలో వృద్ధులు, మహిళలు, దీర్ఘకాలిక రోగులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందించారు. మండల పరిషత్ ఉపాధ్యక్షులు కొణతాల వెంకట్రావు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త రమణ, 104 సిబ్బంది, ఆరోగ్యసిబ్బంది, ఏఎన్‌ఎంలు, ఆరోగ్య కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు,

నేడు తెప్పోత్సవం

పెనుమంట్ర: పెనుమంట్రలో కనకదుర్గమ్మ వారి తీర్థ మహోత్సవం, సీతారాముల తెప్పోత్సవం బుధవారం వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ తమనంపూడి సాయి నారాయణరెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ రెండు ఉత్సవాలు వైభవంగా నిర్వహించడం 60 ఏళ్లుగా ఇక్కడ ఆనవాయితీ అని చెప్పారు. పెనుమంట్రలో బుధవారం నిర్వహించనున్న ఉత్సవాలకు ఏపీ శాప్ చైర్మన్, వైఎస్సార్ సీపీ యూత్ రాష్ట్ర అధ్యక్షుడు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు తేతలి సుధీర్ రెడ్డి తెలిపారు. బైరెడ్డితో పాటు, ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు, ప్రభుత్వ విప్, కొత్త పేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి, రుడా చైర్ పర్సన్ మేడపాటి షర్మిళా రెడ్డి హాజరవుతారని తెలిపారు.

న్యాయవాదులపై దాడులకు నిరసన


తణుకులో నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

తణుకు అర్బన్: దిల్లీలో న్యాయవాది వీరేంద్ర నర్వాన్ దారుణహత్యతో పాటు రాజమండ్రి లీగల్ సర్వీసెస్ అథారిటీ న్యాయవాది దుగ్గిరాల సుభాష్‌పై పోలీసుల అమానుషదాడిని ఖండిస్తూ తణుకు బార్ అసోసియేషన్ న్యాయవాదులు మంగళవారం తమ విధులు బహిష్కరించి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు సూరంపూడి కామేష్ మాట్లాడుతూ న్యాయవాదులపై ఇటీవల కాలంలో దాడులు పెరిగిపోయాయని అన్నారు. న్యాయం కోసం పోరాడే న్యాయవాదులకే రక్షణ లేకపోతే సమాజంలో సామాన్యుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు కేవీవీ సత్యనారాయణమూర్తి, చింతపల్లి నాగేశ్వరరావు, హెచ్ నాగార్జునదాస్, కె.జెస్పాల్, మృత్యుంజయరావు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

ఇరగవరం: ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని ఇరగవరం ఇన్‌చార్జ్ ఎంపీడీవో, తణుకు ఆర్‌డబ్ల్యుఎస్‌డీఈ పి శ్రీనివాస్‌రావు తెలిపారు. మంగళవారం ఇంజనీరింగ్, డిజిటల్ అసిస్టెంట్లుకు, ప్రస్తుతం ప్రభుత్వం అమలు చేస్తున్నా వివిధ పథకాలు పేదలందరికి ఇళ్లు, వంటి వాటి పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా సేవాలు అందించాలన్నారు. క్షేత్ర స్థాయిలో ఇబ్బందులు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. మండలంలోని ఇంచార్జ్ ఎంపీడీవోగా బాధ్యతలు నిర్వహిస్తున్నా కృష్ణ మోహన్ మెడికల్ లీవ్ పై ఉండటంతో వారి స్థానంలో తణుకు ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ పి శ్రీనివాస్‌రావు ఎంపీడీవో మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బి మాలతి, కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సీనియర్ అసిస్టెంటు మూర్తి తదితరులు పాల్గొన్నారు.

కత్తవపాడులో ఉచిత మెడికల్ క్యాంప్


కత్తవపాడు మెడికల్ క్యాంప్‌లో వైద్య పరీక్షలు చేయించుకుంటున్న కారుమూరి సునీల్

ఇరగవరం: మండలంలోని కత్తవపాడు గ్రామంలో మంగళవారం రాష్ట్ర పౌర సరఫరాల, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెకంట నాగేశ్వరరావు అధ్వర్యంలో ఏలూరు ఆశ్రం హస్పటల్ వారి సౌజన్యంతో ఉచిత మోగా మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. దీనిని కారుమూరి సునీల్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా కారుమూరి సునీల్ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ఆరోగ్యశ్రీ ద్వారా గతంలో ఎన్నడు లేని విధంగా అందరికి అనేక రకాల వ్యాధులకు ఉచితంగా చికిత్స అందించడం జరుగుతుందన్నారు. వాటితో పాటుగా నాయకులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రైవేటు హస్పిటల్స్ అందిస్తున్నా వైద్య సదుపాయాలను వినియోగించుకోవాలన్నారు. గ్రామంలో 200 మందికి గుండె, లివర్, కిడ్నీ, కళ్లు, మోకాళ్ల నొప్పులు, షుగర్, బీపీ, క్యాన్సర్ సంబంధిత వ్యాధులకు పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మల్లిడి నాగ వెంకట సత్యనారాయణ, జవ్వాది సురేష్ ,జవ్వాది దుర్గాయ్య, మెరిపె నాగేశ్వరరావు, పిల్లి శ్రీను, వైస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కొప్పిశెట్టి దుర్గా ప్రసాద్, డీసీఎంఎస్ డైరెక్టర్ పెన్మెత్స సుబ్బరాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ


విద్యార్థినికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న మోషేన్‌రాజు, గ్రంధి శ్రీనివాస్

సాక్షి, భీమవరం: పేదలు ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు అన్నారు. గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న స్థానిక తిరుమల కళాశాల విద్యార్థిని ఎ.ప్రణీతకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.10 లక్షల చెక్కును సోమవారం చైర్మన్ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌తో కలిసి బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా సుమారు రూ.3 వేలకు పైగా రోగాలకు పేదలకు ఉచిత వైద్యం అందిస్తుందని ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని వైద్యానికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి నిధులు అందజేస్తున్నట్లు మోషేన్‌రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ వేండ్ర వెంకటస్వామి, వైసీపీ పట్టణాధ్యక్షుడు తోట భోగయ్య తదితరులు పాల్గొన్నారు.

సుందరంగా మినీ పార్కు


మినీ పార్కును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్

భీమవరం (ప్రకాశంచౌక్): భీమవరం మునిసిపల్ కార్యాలయ ఆవరణలో రూ.15 లక్షలతో నిర్మించిన మినీ పార్కు సుందరంగా ఉందని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం సాయంత్రం ఆయన పార్కును ప్రారంభించి మాట్లాడారు. మునిసిపాలిటీకి వచ్చే ప్రజలు సేద తీరటానికి ఎంతో అనువుగా ఉంటుందన్నారు. పార్కు నిర్వహణను సక్రమంగా చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఇంజనీరింట్ అధికారులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ ఎస్ శివరామకృష్ణ, డీసీఎంఎస్ చైర్మన్ వేండ్ర వెంకటస్వామి, తోట భోగయ్య. ఎంఇ పి త్రినాథరావు, డిఇ నారాయణరావు, వేండ్ర ప్రసాద్, నల్లం రాంబాబు, ఆర్జురాజు, తదితరులు పాల్గొన్నారు.

బొండాడలో ముగిసిన కల్యాణ మహోత్సవాలు


బొండాడలో అన్నసమారాధన నిర్వహిస్తున్న దృశ్యం

కాళ్ల: మండలంలోని బొండాడ గ్రామంలో కందుల లక్ష్మణస్వామి, లక్ష్మీతులసమ్మ దంపతులచే ప్రతిష్టించిన భద్రాద్రి శ్రీరామచంద్రస్వామి వార్షిక కల్యాణ మహోత్సవాలు ఘనంగా ముగిసాయి. ఈ మహోత్సవాల్లో భాగంగా ఆలయ ప్రాంగణంలో సోమవారం రాత్రి ప్రదర్శించిన బాలనాగమ్మ, శ్రీకృష్ణార్జునయుద్ధం నాటకాల్లో పాత్రధారులు ప్రదర్శించిన నటన ఆకట్టుకుంది. అదేవిధంగా కల్యాణ మహోత్సవాల ముగింపుని పురస్కరించుకుని ఆలయ ప్రాంగణంలో మంగళవారం అఖండ అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. తొలుత పలు రకాల పిండి వంటలతో స్వామి అమ్మవార్లకు నైవేద్యం సమర్పించిన అనంతరం భక్తులకు ప్రసాదం వడ్డించారు. గత వారం రోజులుగా నిర్వహిస్తున్న స్వామివారి కల్యాణం మహోత్సవాలు ముగింపు సందర్భంగా అన్నసమారాధన నిర్వహించినట్లు నిర్వాహకుడు, మాజీ ఎంపీపీ కందుల వెంకటమల్లిఖార్జునరావు తెలిపారు. దాతలు, భక్తుల సహకారంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి వేలాది మంది భక్తులు అన్న సమారాధనలో పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లను గ్రామ పెద్దలు, రామాలయం కమిటీ సభ్యులు, భక్తులు పర్యవేక్షించారు.

39 మందికి ఉచిత వైద్యసేవలు


తణుకులో ఉచిత వైద్యసేవలు అందిస్తున్న దృశ్యం

తణుకు అర్బన్: సజ్జాపురం సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. రాష్ట్రపతి రోడ్డులోని అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన ఈ శిబిరానికి హాజరైన 39 మందికి డాక్టర్ భూపతిరాజు రమేష్‌చంద్రబాబు, డాక్టర్ పులైపు సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో వైద్యసేవలు అందచేసి ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షలు చేశారు. అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఈదర ప్రసాదరావు, కోసూరి గాంధీ, అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అడ్డాల సత్యనారాయణ, ఇవటూరి లక్ష్మణరావు పాల్గొన్నారు.

జిల్లా వర్క్ ఇన్‌స్పెక్టర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక


తణుకులో నూతనంగా ఎన్నికైన వర్క్ ఇన్‌స్పెక్టర్స్ కమిటీ నాయకులు

తణుకు అర్బన్: గృహనిర్మాణ శాఖ జిల్లా వర్క్ ఇనస్పెక్టర్స్ యూనియన్ నూతన కమిటీని మంగళవారం తణుకులో ఎన్నుకున్నారు. తణుకు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో జిల్లా అధ్యక్షుడిగా కె.రాజు, గౌరవ అధ్యక్షుడిగా ఎం.సురేష్, ఉపాధ్యక్షుడిగా టి.మురళీకృష్ణ, కార్యదర్శిగా పి.పల్లపరాజు, కోశాధికారిగా ఎస్‌హెచ్‌ఎంపీవో ప్రసాద్, సభ్యులుగా బి.ఇస్మాయిల్‌లూథర్, వి.శ్రీనివాసరావు, కె.నాగేశ్వరరావు, ఎం.శ్యామ్‌బాబు, ఎస్ఎస్‌వీ సత్యనారాయణ, సీహెచ్‌వీ గోపాలకృష్ణ ఎన్నికయ్యారు.

అరుణాచలం గిరి ప్రదక్షిణ యాత్రా స్పెషల్ బస్సు ప్రారంభం

తాడేపల్లిగూడెం (టీఓసీ): ఏపీఎస్ ఆర్టీసీ తాడేపల్లిగూడెం డిపో నుంచి మంగళవారం రాత్రి అరుణాచలం గిరి ప్రదక్షిణ యాత్రా స్పెషల్ బస్సు తరలివెళ్ళింది. ఈ యాత్ర బస్సును ఆర్టీసీ డిపో మేనేజర్ యేలూరి సత్యనారాయణ మూర్తి ప్రారంభించారు. శ్రీ కళాహస్తి దర్శనం, కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి దర్శన, శ్రీపురం లక్ష్మి అమ్మవారి గోల్డెన్ టెంపుల్ దర్శనం, అరుణాచలం గిరి ప్రదక్షిణ, అనంతరం తిరుగు ప్రయాణం 7వ తేదీ తాడేపల్లిగూడెం చేరుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సూపర్‌వైజర్ సురేష్, విజయకుమార్, సీతారాం, మాధవరావు, సిబ్బంది పాల్గొన్నారు.

లూథరన్ చర్చిలో పరిశుద్ధవారపు ఆరాధనలు

పెంటపాడు: పట్టణంలోని లూథరన్ ఎ. క్లాస్ ప్యారిష్ చర్చిలో రెండు రోజుల నుంచి పరిశుద్ధ వారపు ఆరాధన ప్రార్థనలు ఘనంగా జరుగుతున్నాయి. గుడ్‌ఫ్రైడే అనంతరం ఈనెల 9న ఈస్టర్ పురస్కరించుకొని ఉదయం 10 గంటలకు ప్రత్యేక ఈస్టర్ ఆరాధన అనంతరం ఏఈఎల్‌సీ క్రిష్టియన్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ టి. జయప్రకాష్ ఈస్టర్ సందేశాన్ని వినిపిస్తారని గురుమండల అధ్యక్షుడు కె. విజయరాజు తెలిపారు. క్రైస్తవ విశ్వాసులు ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని దైవ దీవెనలు పొందాలని కోరారు.

నేడు మంత్రులు అత్తిలి రాక...

అత్తిలి: రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత, రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు బుధవారం అత్తిలి మండలంలో పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ తెలిపారు. ఉదయం 11.30 గంటలకు అత్తిలి మండలం కె.సముద్రగట్టు గ్రామంలో రైతులకు పవర్ టిల్లర్లు పంపిణీ, మధ్యాహ్నం 12 గంటలకు స్కిన్నెరపురంలో రైతు భరోసా కేంద్రం, వెల్‌నెస్ సెంటర్‌ల నూతన భవనాలను ప్రారంభిస్తారని తెలిపారు. పార్టీ శ్రేణులంతా ఈ కార్యక్రమాలకు హాజరుకావాలని కోరారు.

పోటీతత్వాన్ని అలవర్చుకోవాలి

పోడూరు: విద్యార్థులు చిన్ననాటి నుంచి పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని గుమ్మలూరు మెయిన్ స్కూల్ హెచ్‌ఎం కొల్లాబత్తుల సూర్యకుమార్ అన్నారు. యూటీఎఫ్ మండలశాఖ ఇటీవల నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో పాఠశాలకు చెందిన 5వ తరగతి విద్యార్థిని స్కూల్ కాంప్లెక్స్ స్థాయిలో తృతీయ బహుమతి సాధించింది. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాలలో హెచ్‌ఎం సూర్యకుమార్, ఉపాధ్యాయులు ఆశ్రితను అభినందించారు.

పేరుపాలెం సౌత్‌లో ఫ్యామిలీ ఫిజీషియన్

మొగల్తూరు: పేరుపాలెం సౌత్ 2 సచివాలయం పరిధిలో మంగళవారం ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. తూర్పుతాళ్ళు ప్రభుత్వ ఆసుపత్రికి చెందిన డాక్టర్ పి రంజిత్‌కుమార్ సుమారు 62 మంది రోగులను పరీక్షించారు. పీహెచ్‌సీకి వచ్చిన వారితో పాటు అంగన్‌వాడీ చిన్నారులను, లేవలేని స్థితిలోఉన్న రోగుల ఇంటికి వెళ్లి పరీక్షలుచేసి మందులు అందజేశారు.

టిడ్కో ఇళ్లు తక్షణమే కేటాయించాలి



తూర్పువిప్పర్రు సచివాలయంలో వినతి పత్రం అందిస్తున్న సీపీఐ నాయకులు

ఇరగవరం: మండలంలోని పెరుగుతున్న గృహ నిర్మాణ సామాగ్రి ధరలకు అనుగుణంగా జగనన్న ఇళ్ల నిర్మాణానికి రూ.5లక్షలు కేటాయించాలని సీపీఐ మండల నాయకులు వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం రాష్ట్ర సీపీఐ, వ్యవసాయ కార్మిక సంఘం పిలుపులో భాగంగా తూర్పువిప్పర్రు, కె కుముదువల్లి గ్రామాల్లోని సచివాలయల వద్ద ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. టిడ్కో ఇళ్లు తక్షణమే లబ్ధిదారులకు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడ్డాల సత్యనారాయణ, కుడిపూడి వెంకట రెడ్డి, చిక్కాల బ్రహ్మయ్య, గుడిమెట్ల కోటేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా గ్రూప్-4 పరీక్ష

సాక్షి, భీమవరం: జిల్లాలో మంగళవారం నిర్వహించిన గ్రూప్ 4 పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో రెండు షిఫ్టులకుగాను 350 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా 37 మంది గైర్హాజరయ్యారు. తాడేపల్లిగూడెంలోని వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో 240 మందికిగాను 28 మంది, శశి ఇనిస్టిట్యూట్‌లో 180 మందికి గాను 34 మంది హాజరయ్యారు.

వృద్ధులకు భోజనం ప్యాకెట్ల పంపిణీ

సాక్షి, భీమవరం: భీమవరం కేజీఆర్ఎల్ ఫార్మసీ కళాశాల విద్యార్థులు స్థానికంగా నివసించే వృద్ధులకు, నిరాశ్రాయులకు మంగళవారం భోజనం ప్యాకెట్స్ పంపిణీ చేశారు. కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కె జాకబ్‌ఇస్సాక్ ప్రోత్సహంతో పట్టణంలోని రైల్వేస్టేషన్, వివిధ కూడల్లోని వృద్ధులకు ఆహారం పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు.

కొంతేరు జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణం ప్రారంభం

యలమంచిలి: కొంతేరులోని జగనన్న కాలనీ లే అవుట్-3లో పలు ఇళ్లకు మంగళవారం లబ్ధిదారులు శంకుస్థాపన చేశారు. ఈ కాలనీలో 73 మందికి పట్టాలు ఇచ్చారు. కాలనీ లోపలకు వెళ్లడానికి పంట బోదె అడ్డుగా ఉంది.దీంతో ఇంత వరకు ఇళ్ల నిర్మాణం ప్రారంభం కాలేదు. ఇటీవలే ఓటీఎస్ నిధులతో బోదెకి కల్వర్టు నిర్మించడంతో లబ్ధిదారులలో సుమారు 50 మంది సొంతంగా ఇళ్ల నిర్మాణానికి ముందుకు వచ్చారు. కొంతమంది మూడో ఆప్షన్‌లో ఇల్లు నిర్మించాలని కోరడంతో అధికారుల పర్యవేక్షణలో శంకుస్థాపన చేయించారు. కాంట్రాక్టర్‌ను తీసుకువచ్చి ఇళ్ల నిర్మాణానికి ప్లానింగ్ వేయించారు.

ఆర్థిక సాయం అందజేత

ఆకివీడు: అనారోగ్యంతో మంచం పట్టిన కళాకారుడు కుంచాడ మోహనరావుకు రైస్‌మిల్లు కార్మికుడు పెంకి అప్పారావు తన రిటైర్‌మెంట్ అనంతరం వచ్చిన ఫించన్ సొమ్ము రూ. 3,576లు మంగళవారం అందజేశారు. సీపీఎం సీనియర్ నాయకులు బీ.సత్యనారాయణ చేతుల మీదుగా సొమ్మును మోహనరావుకు అందజేశారు. రైస్‌మిల్లు కార్మికుడుగా, రిక్షా కార్మికుడిగా జీవనయాత్ర కొనసాగించిన మోహనరావు విప్లవ గేయాలకు డప్పు వాయిద్యాన్ని అందించేవారు. నటుడుగా సీతారామరాజు నాటికలో ఆదివాసీ పాత్రను పోషించి పలువురు మన్ననలు పొందారు. గత ఏడాది కాలంగా మంచం పట్టిన ఆయన ఆర్థిక స్థితి బాగుండకపోవడంతో తనకు తోచిన సహాయం అందజేసినట్లు అప్పారావు తెలిపారు.

యువత మానవ సంబంధాలను అధ్యయనం చేయాలి

సాక్షి, భీమవరం: మానవ సంబంధాలను అధ్యయనం చేసినప్పుడే యువతకు నిజమైన విజ్ఞానం లభిస్తుందని ఆదికవినన్నయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ ఎస్ కిరణ్‌చంద్ర అన్నారు. భీమవరం ఆర్ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఎన్ఎస్ఎస్ యూనిట్ రెస్టోరేషన్ సభలో ఆయన మాట్లాడారు. ఎన్ఎస్ఎస్ వలంటీర్ల సమాజంలోని అట్టడుగువర్గాల కష్టసుఖాలను అధ్యయనం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వీకేజే ప్రసూన, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కాకుమాని శ్రీనివాసరావు, సుందర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు జి సుందరరావు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎస్ లక్ష్మీకాంతం, ఆర్ అరవిందస్వామి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆకివీడులో ఆసరా సదస్సు

ఆకివీడు: ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా అమలు జరుపుతున్న నవరత్నాల్లో ఒకటైన డ్వాక్రా రుణమాఫీ పథకం మూడవ విడత కార్యక్రమం ఆకివీడు పట్టణంలోని సీఎం హైస్కూల్ గ్రౌండ్‌లో ఈ నెల 5వ తేదీ బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు ఆసరా కార్యక్రమం జరుగుతుందని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్.నర్సింహారాజు మంగళవారం చెప్పారు. ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేస్తున్న ముఖ్యమంత్రి మనకు దొరకడం అదృష్టమన్నారు. సీఎంకు కృతజ్ఞత తెలిపే విధంగా మహిళలు ఆసరా సదస్సుకు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

పేరు మార్పు
నేను బాజె సీత వెంకట నాగ లక్ష్మి, భర్త. శ్రీనివాస రావు, నివాస డి.నెం.34-6-11, బొమ్మల వీధి, వార్డు నెం.30, తణుకు టౌన్, తణుకు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర ఇందుమూలంగా యావన్మందికి బహిరంగంగా తెలియజేయునది. ఏమనగా నా పేరు మెండు సీతా వెంకట నాగలక్ష్మి (పాత పేరు) కు బదులుగా బాజె సీత వెంకట నాగ లక్ష్మి (కొత్తపేరు) గా మార్చుకొనుచున్నానని ఇకపై అన్నీ బాజె సీత వెంకట నాగ లక్ష్మి పేరుపై జరుగునని తెలియపర్చుచున్నాను.

మార్కెటింగ్ & ఫీల్డ్ స్టాఫ్ కావలెను
ప్రముఖ కంపెనీ వారికి తాడేపల్లిగూడెం, తణుకు, గణపవరం మండలాల్లో పనిచేయుటకు మార్కెటింగ్ మరియు ఫీల్డ్ స్టాఫ్ కావలెను. 10వ తరగతి/ITI చదివి కలెక్షన్ టీంలో పనిచేసిన అనుభవం ఉండి స్వంత మోటారు సైకిల్ కలిగియున్న స్థానిక అభ్యర్థులకు ప్రాధాన్యత కలదు. వెంటనే సంప్రదించండి.
ఆకర్షణీయమైన జీతం + ఇన్‌సెంటివ్స్ ఇవ్వబడును
97032 38899, 95818 66999

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
తాడేపల్లిగూడెం: 90102 23729, 90100 68395, 63097 62918
తణుకు: 90108 43311, 90100 51493
Office mail : tpgadvt@gmail.com